విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 15 మార్చి, 2025 | 4 పేజీలు

కమనీయం... ప్రసన్నుడి కళ్యాణం

- రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం
- కొండ బిట్రగుంటలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు
- బిట్రగుంట ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు (కలెక్టరేట్): జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్ర వారం కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో వేద పండితులు కన్నుల పండువగా నిర్వహించగా, వేల సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించారు. గోవింద నామస్మరణలతో కొండ బిట్రగుంట మారుమోగింది. తొలుత శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ లాంఛనాలతో స్వామి, అమ్మవార్లకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రములు సమర్పించారు. అంతరం అశేష భక్తజనంతో కలిసి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవ వేడుకలోని అద్భుతమైన ప్రతి ఘట్టాన్ని కూడా వేద పండితులు భక్తులకు సాక్షాత్కరింప చేయగా, మంత్రి భక్తిశ్రద్ధలతో వీక్షించారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామి, అమ్మవారిని మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు దర్శించు కున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ దేవాదాయ శాఖ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దేవాదాయ శాఖ మంత్రిగా మూడోసారి దర్శించుకోవడం, బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం అదృష్టం, పూర్వజన్మ సుకృతంగా చెప్పారు. కొండ బిట్రగుంట ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, వారికి దేవాదాయ శాఖ తరపున బిట్రగుంట ఆలయ పరిధిలో ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా అన్నివిధాల సహకారం అందిస్తామని చెప్పారు. 12.50 కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారని, అన్ని పనులు కూడా టెండర్లు పూర్తయి మొదలవుతున్నట్లు చెప్పారు. ఆలయ ప్రాంగణం లో కళ్యాణ మండపం, ఈవో కార్యాలయం, విశ్రాంతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. తిరుమల తరువాత దక్షిణాదిన బిట్రగుంట క్షేత్రము అత్యంత ప్రసిద్ధి చెందినదని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ 27 సంవత్సరాల క్రితం రెండు లక్షల రూపాయలతో శిధిలావస్థలో ఉన్న ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభించామని చెప్పారు. ఆనాటి నుంచి నేటి వరకు కూడా ప్రభుత్వాల సహకారంతో బిట్రగుంట ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కావలి ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి ఎన్నికైనప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి నిరంతరం ఆలోచన చేస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. దేవాదాయ శాఖ

2లో

కావలి మున్సిపాలిటీలో పన్నుల వసూలు షురూ

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం పరిధిలో మొత్తం పన్నులు సంవత్సరానికి 16 కోట్ల వసూలు చేయవలసి ఉండగా వాటిలో ప్రభుత్వ ఆస్తులు కోర్టు పరిధిలో ఉన్నవి పోను మొత్తం పది కోట్ల వరకు వసూలు చేయవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పన్నులు వసూలు కార్యక్రమంలో భాగంగా కావాలి మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఈరోజు వరకు ఏడు కోట్లు వరకు వసూలు చేయగలిగారు. ఇంకా మూడు కోట్ల వరకు నీటి పన్నులు రావలసి ఉండగా శుక్రవారం కమిషనర్ మున్సిపల్ రెవెన్యూ అధికారులు మున్సిపల్ మేనేజర్ అందరూ సంయుక్తంగా బకాయిలు చెల్లించవలసిన యజమానుల వద్దకు వెళ్లి మున్సిపాలిటీకి చెల్లించవలసిన పన్నులు బకాయిలను వెంటనే చెల్లించాలని లేనిచో మీ ఇళ్లకు షాపులకు తాళాలు వేస్తామని తెలియపరచి వారి వద్ద నుంచి పన్నుబకాయలు వసూలు చేయడం జరిగింది. మార్చి 31 వరకు మాత్రమే పన్ను చెల్లించవలసిన గడువు ముగియడంతో వెంటనే చెల్లించాలని ఈ సంవత్సరం వడ్డీ రాయితీలు కూడా ఉండవని ఆస్తి యజమానులకు కమిషనర్ తెలియపరిచారు. నీటి కుళాయి కనెక్షన్లు 6900 కనెక్షన్లు ఉండగా అనధికారింకంగా 1000 వరకు ఉన్నాయని గుర్తించాం నీటి కొళాయి కనెక్షన్లన్నీ త్వరలో రెగ్యులేషన్ చేసి వాటి అన్నిటికి పన్ను వసూలు చేస్తామని తెలియపరిచారు. అలాగే అమృత్ వన్ పథకం కింద 2005లో జివిపి పైపులును అమర్చారని ఆ పైపులు అన్ని మరమ్మతులకు నోచుకోవటంతో కొత్తగా అమృతం 2 పథకం కింద కావలి శాసనసభ్యులు 13 కోట్ల వరకు శాంక్షన్ చేపించుచున్నారని ఈ 13 కోట్లతో కొత్త పైపులైన్లు అమర్చి మంచినీటి ఎటువంటి అసౌకర్యం కలకుండా చూస్తామని కమిషనర్ తెలియపరిచారు.

గవర్నర్, ఉన్నత విద్య మండలి చైర్మన్‌ను కలిసిన విఎస్‌యు వైస్ ఛాన్సలర్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: విక్రమ సింహపురి యూనివర్శిటీ నూతనంగా నియమితులైన వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఇటీవల ఆంధ్రప్రదేశ్ గవర్నర్, విశ్వవిద్యాలయాల అధిపతి సయ్యద్ అబ్దుల్ నజీర్ని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సమావేశంలో విశ్వవిద్యా లయ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధనలకు ప్రోత్సాహం, విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలపై ఆయన విశ్లేషణాత్మ కంగా వివరించారు. అదనంగ, వర్సిటీ పరిపా లనలో పారదర్శకత తీసుకురావడం, విద్యార్థులకు మెరుగైన అవకాశాలను అందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు గురించి చర్చించారు. గవర్నర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అమలు చేయాల్సిన ప్రాధాన్యతాయుత చర్యలపై మార్గదర్శకాలు అందజేశారు. ఈ సమావేశంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత కూడా పాల్గొన్నారు. అనంతరం, ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. మధుమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశోధన ప్రోత్సాహం, విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన ఇతర ముఖ్యాంశాలు చర్చించబడ్డాయి. ప్రొఫెసర్ మధుమూర్తి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇస్తూ, నూతన విద్యా విధానాల అమలు, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, పరిశోధన వ్యాప్తికి అవసరమైన చర్యలపై సూచనలు తెలియజేశారు.

అగ్రిగోల్డ్ జామాయిల్ అక్రమ రవాణా పై మేకపాటి ధ్వజం

విశాలాంధ్ర-వరికుంటపాడు: శనివారం ఉదయం 10 గంటలకు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం కనియంపాడు గ్రామ రెవెన్యూ విలేజ్ నందు ఉన్న జామాయిల్ ఎర్రచందనం వంటి విలువైన కలపను అక్రమంగా నరికివేతకు గురి అయిన అగ్రిగోల్డ్ భూములను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తో కలసి ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరిశీలిస్తారు. అనంతరం చెట్లు నరికివేతకు కారణమైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని వరికుంటపాడు మండల తహశీల్దార్ వారికి వినతి పత్రం అందజేయడం జరుగును.కావున అగ్రిగోల్డ్ బాధితులకు బాసటగా ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుచున్న ఈ కార్యక్రమములో వరికుంట పాడు మండలంలోని ఎంపీటీసీ సర్పంచులు, అనుబంధ సంఘాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొని పై కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా వైసీపీ కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు విజ్ఞప్తి చేశారు.

శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నగదు బహుమతుల కవితల పోటీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఐఎస్ఓ గుర్తింపు పొంది నిరంతరం కవులను ప్రోత్సహిస్తూ, తెలుగు భాష సాహిత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా పరిఢవిల్లేలా చేస్తున్నా శ్రీ శ్రీ కళా వేదిక ప్రపంచ కవితా దినోత్సవం మరియు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ కళా వేదిక సిఈఓ డా. కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నగదు బహుమతుల కవితల పోటీ నిర్వహించడం జరుగుతోందని శ్రీశ్రీ కళావేదిక జాతీయ జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీభూషణం ఒక ప్రకటనలో తెలిపారు.సామాజిక ఇతివృత్తం కలిగిన అంశం తీసుకుని కవిత రాయవలసి ఉంటుందని, ఈ పోటీలోమొదటి బహుమతి: రూ.2 వేలు, రెండవ బహుమతి, రూ.1,500, మూడవ బహుమతి రూ.1000, నాల్గవ బహుమతి రూ.600 పది కన్సోలేషన్ బహుమతులు.. ఒక్కొక్కరికి రూ.500 ఇవ్వడం జరుగుతుందని, ఈ కవితల పోటీలో పాల్గొనదలచిన వారు 82475 19925, 93816 02177, 98664 81047 నంబర్లను సంప్రదించాలన్నారు. నగదు బహుమతులు గెలుచుకున్నవారికి ఈ నెల 23వ తేదిన రాజమహేంద్రవరంలో జరుగు సాహిత్య సదస్సులో అందించడం జరుగుతుంది. కవిత పంపవలసిన ఆఖరు తేది మార్చి 16. కావున ఈ అవకాశం కవులు ఉపయోగించు కోవాలని ఈశ్వరీభూషణం తెలియజేశారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-జలదంకి: మండల కేంద్రమైన జలదంకిలో జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య ఆధ్వర్యం లో శుక్రవారం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన నాయకులు, కూటమి నేతల తో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా రామచైతన్య మాట్లాడుతూ జనసేన తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి నేతల సహకారంతో రాష్ట్రంలో జన రంజక పాలన సాగుతుందన్నారు. జలదంకిలో భారీ స్క్రీన్ ఏర్పాటుచేసి పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ కార్యక్రమాన్ని ప్రజలందరు తిలకించేందుకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, టిడిపి పెద్దాపురం పిఠాపురం యువనేత మునగాల తిరుమలరెడ్డి, కూటమి పార్టీల అభిమానులు పాల్గొన్నారు.

కమనీయం ప్రసన్నుడి కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి) మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి సారధ్యంలో ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామ్యం కావడం భగవదనుగ్రహంగా భావిస్తున్నట్లు బీద రవిచంద్ర చెప్పారు. 2028 బ్రహ్మోత్సవాల నాటికి ఆలయంలో శాశ్వతంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన గురుతుల్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం, మొదటిసారిగా ఒక దేవాదాయ శాఖ మంత్రి బిట్రగుంట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. రూ. 1.85 కోట్లతో ఆలయానికి కాంపౌండ్ వాల్, 2.65 కోట్ల టిటిడి నిధులతో గాలిగోపురం నిర్మాణ పనులు త్వరలోనే మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. కళ్యాణ కట్ట, కళ్యాణ మండపం, అన్నదాన సత్రం నిర్మాణాలు మొదలైన ఆలయ అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున దాతలు ముందుకొస్తున్నారని, వారందరి సహాయ సహకారాలతో, దేవాదాయ శాఖ నిధులతో బిట్రగుంట ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయనున్నట్లు కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఈవో అరవ రాధాకృష్ణ, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్-2025 పథకానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-రాపూరు: ప్రధానమంత్రి ఇంటర్నషిప్ ప్రోగ్రామ్ క్రింద పదవ తరగతి ఆపై చదువుకున్న యువతీ, యువకులు ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్-2025 పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన అభ్యర్థుల కు ఏడాది పాటు నెలకు 5 వేలు చొప్పున, మొదటి నెల 6 వేలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ ప్రక్రియ ఈ నెల 30న ముగుస్తుంది. కావున యువతీ, యువ కులు అందరూ దరఖాస్తు చేసుకోవాలి. అదే విధంగా ఈ పథకం క్రింద దేశంలోని దాదాపు 500 కంపెనీలలో ఇంటర్న్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. కావున అందరూ ఈ పథకాన్ని వినియోగించేకోవాలని రాపూరు భారతీయ జనతాపార్టీ మండలాధ్యక్షులు దూడల పెంచలయ్య తెలియజేశారు.

యాదవ ఎంప్లాయిస్ సొసైటీ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు మినీ బైపాస్ గెస్ట్ ఇన్ లోయాదవ ఎంప్లాయిస్ సొసైటీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు దామిని బోయిన వెంకటేశ్వర్లు అధ్వర్యంలో జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్.రవీంద్ర, ప్రధాన కార్యదర్శిగా పల్లా శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శి గా యనమల జానకిరామ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఆర్టీసీ వెంకటేశ్వర్లు, పులి జగదీష్, కాళ్ళ వెంకటేశ్వర్లు, ఏటుల గుమ్మడి శ్రీనివాసులు, మన్మధరావు, డీటీ మురళి, శివ, వెటర్నరీ, సుకుమార్, సురేష్ బాబు, కోటేశ్వరరావు, సుంకు వెంకటేశ్వర్లు, గురవయ్య, పవీన్, జేవిఎల్ ప్రసాద్ జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయవాది నిఖిల్ చౌదరికి సన్మానం

విశాలాంధ్ర-కావలి: 69 గ్రామాల శంబన్ కులస్తులకి న్యాయబద్ధమైన ఒకే ఒక ఉభయకర్త అనేది రుజువు చేసిన న్యాయవాది. గరుడసేవ రోజు కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దర్శనమునకు ఆహ్వానమునకు కలిగినాము. ఆయన ఆరోజు అందుబాటులో లేనందువలన తర్వాత రోజు మన యొక్క సత్రమునకు వచ్చినారు. న్యాయవాది అయిన నిఖిల్ చౌదరిని అపూర్వంగా మర్యాదపూర్వకముగా సత్రంలో సత్కరించి సన్మానం చేయడం జరిగింది. శంభన్ కులస్తుల కోరిక మేరకు మన ఉభయానికి గాని మన సత్రమునకు గాని నా వంతు ఎలాంటి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ మీకు అందగా ఉంటానని హామీ ఇచ్చారు. అందుకుగాను మన 69 గ్రామాల ప్రజలందరూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో ప్రతి నిమిషం పరిశీలిస్తూ విజయం సాధించి పెట్టిన కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్యా కృష్ణా రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. రాబోయే రోజులలో మన ఉభయమునకు సంబంధించి లేదా సత్రం కు సంబంధించి ఏ రాజకీయ నాయకుడైన ఏ దేవాదాయ శాఖ వ్యక్తి అయిన లేదా మరి ఏ ఇతర కులానికి సంబంధించిన వాళ్ళు నాది నాది అనేది లేకుండా చేస్తానని మాట ఇచ్చినారు. వారి తండ్రిగారైన రాజకుమార్ చౌదరికి మన 69 గ్రామ ప్రజలందరూ ఎల్లప్పుడూ రుణపడి ఉండాలి. తొందరలో దీనికి సంబంధించి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది అందుకుగాను అందరికీ చెప్పి ఒక రోజు మీటింగ్ ఏర్పాటు చేసుకున్నాం. మరొక విషయం ఏమిటంటే ఈ గరుడసేవ ఉత్సవం ఒక్క శంభుని పాలెం గ్రామమే కాదు, అన్ని గ్రామాలకు సంబంధించినది ఒక్క ఉభయకర్త మాత్రమే శంభుని పాలెం గ్రామం నుంచి పురిని వెంకటేశ్వర్లు ఉంటారు. ఈ కమిటీ సభ్యులు ఒక్క నాటారి తప్ప మిగతా వాళ్ళందరూ 69 గ్రామాలలో ఉంటారు. ఈ కార్యక్రమానికి సహకరించిన శంబన్ కులస్తులందరికీ శంభుని పాలెం గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లల్ని అక్కున చేర్చుకున్న దాతలను అభినందించిన డాక్టర్ విజయ భాస్కరరావు

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు జిల్లా కావలి పట్టణం తుఫాన్ నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం మరియు ప్రతి నెలా వారి పేరు మీద పోస్టాఫీస్లో 1000 రూ నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు డాక్టర్ విజయ భాస్కర రావు, విశ్రాంత లెక్చరర్ ఎంవిఎన్ ప్రసాదరావులు పాల్గొన్నారు. నిత్యావసర వస్తువులు వితరణ అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ విజయ భాస్కర రావుని సంయుక్త సేవా సంస్థ ద్వారా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నేటి ముఖ్య అతిథి డాక్టర్ సి హెచ్ విజయ భాస్కర రావు మాట్లాడుతూ ఆటోడ్రైవర్ సురేంద్ర గత 12 సంవత్సరాల క్రితం సంయుక్త సేవా సంస్థను స్థాపించి దాతల సహకారంతో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా నిరాదరణకు గురైన పిల్లల్ని సంయుక్త సేవా సంస్థ ద్వారా దత్తత తీసుకొని ప్రతినెలా వారి జీవనానికి అవసరమైన నిత్యావసర వస్తువులు, వారి పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో ప్రతినెల 1000 రూపాయలు జమ చేస్తున్న దాతలు అందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. పిల్లలందరూ బాగా చదువుకోవాలని చదివే అన్నిటికీ మూలం అని తెలిపారు. తమ యొక్క సహాయ సహకారాలు సంయుక్త సేవా సంస్థకు ఎప్పుడు ఉంటాయని తెలియజేశారు. సంస్థ సీనియర్ సభ్యులు ఎంవిఎన్ ప్రసాద రావు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పిల్లలకు సంరక్షణ అందిస్తున్న డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి.ఉషారాణి దంపతులకు, డాక్టర్ పార్థసారథి రాజు - డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి, డాక్టర్ కె.ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవీలత దంపతులకు, డాక్టర్ పి.శ్రీధర్ - డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు, పి.పద్మజకు, యమ్ నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు పచ్చిపులుసు వేదవ్యాస్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

బైక్ ర్యాలీతో ఆకట్టుకున్న జన సైనికులు

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలులో జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం మండలాధ్యక్షుడు పెనుబాక ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి వీరభద్ర స్వామి గుడి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి నూతనంగా జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ మహిళ అధ్యక్షులు వాణి భవాని మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఎన్నికల్లో 21 సీట్లు పోటీ చేసి 21 సీట్లు గెలిచిన ఘనత మా అధ్యక్షుడు ఒక్క పవన్ కళ్యాణ్‌కి దక్కుతోందని అన్నారు. మనుబోలు నూతనంగా జెండాను ఆవిష్కరించడం శుభ పరిణామం అన్నారు. పవన్ కళ్యాణ్ బాటలో ప్రతి జన సైనికుడు నడవడం జరుగుతోందని తెలిపారు. మండల అధ్యక్షుడు పెనుబాక ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా నాయకులు అజయ్ కుమార్ సర్వేపల్లి ఇంచార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆదేశాల మేరకు మనుబోలు జనసేన ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి ప్రశ్నించే ధైర్యాన్ని పోరాడే తత్వాన్ని మా అధినేత పవన్ కళ్యాణ్ మాకు ఇచ్చారని అన్నారు .ఎంతో కష్టపడి గత 12 ఏళ్లుగా పార్టీని సొంత ఖర్చులతో నడపడమే కాకుండా జన సైనికులకు దిశా నిర్దేశం చేస్తూ రెండు ఎంపీ సీట్లు, 21 ఎమ్మెల్యే సీట్లు గెలిచి తన మంత్రిత్వ శాఖ ద్వారా గ్రామాల్లో సిసి రోడ్లు లతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా దేశ సైనికుల దగ్గర్నుండి సాయం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ విపత్తు వచ్చిన తమ వంతు ఆర్థిక సాయం అందిస్తూ ఆయన కంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. రాబోయే తరాల్లో జనసేన ఒక శక్తిగా మారడం ఖాయం అన్నారు. అనంతరం జన సైనికులు మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల్లో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ స్థాపించి తమకంటూ 21 సీట్లు గెలిచి సత్తా చాటారన్నారు. రాబోయే రోజుల్లో దిశ నిర్దేశం కానున్నారని అన్నారు. అంతకు ముందు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. బైక్ ర్యాలీతో బానాసంచా మేళ తాళాలతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కాదర్ వల్లి, నీటి సంఘం టిసి మహేష్, ఉదయ్, కిరణ్, బాబు,ఆర్గనైజర్ జాకీర్, ఆనంద్, పోలయ్య, వెంకయ్య, సురేష్, సతీష్, శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాల-కాకాణి భేటీ

విశాలాంధ్ర-నెల్లూరు (కలెక్టరేట్): నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిగారితో భేటీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నెల్లూరు నగరంలోని జిల్లా వైసీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కాకాణి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు పలు అంశాలపైన, జిల్లాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య,పాశం శ్రీనివాస్, హరిబాబు యాదవ్, యేసు నాయుడు, మల్లు సుధాకర్ రెడ్డి, వైవి రెడ్డి, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, శ్రీధర్ బాబు, కల్లూరు లక్ష్మీరెడ్డి, నాగ శ్రీనివాసులు రెడ్డి, షేక్ అల్లా బక్షు, షేక్ జిలాని, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు రాష్ట్ర సమాచార కమిషన్ నోటీస్: కొప్పాల రఘు

విశాలాంధ్ర-నెల్లూరు(కలెక్టరేట్): నెల్లూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అప్పటి ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ అధికారిపై ప్రముఖ ఆంధ్రజ్యోతి తెలుగు దినపత్రిక జిల్లా ఎడిషన్ లో ప్రచురించబడిన వార్తపై అప్పటి ఇన్చార్జి అధికారి వారు జిల్లా కలెక్టర్ గారి పర్మిషన్ లేకుండానే పత్రిక బ్రాంచ్ మేనేజర్ వారికి స్టాఫ్ రిపోర్టర్ పై తన వ్యక్తిగత అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నోటీస్ జారీ చేసిన విషయంలో కేసులు ఉన్న ఎస్సీ/ఎస్టీ నాయకులు అని సంబోధించిన విషయంపై దళిత నాయకులు కొప్పాల రఘు సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం వారికి క్రిమినల్ కేసులు కలిగియున్న ఎస్సీ/ఎస్టీ నాయకుల వివరాలు తెలపగలరని రాతపూర్వకంగా కోరుతూ తేదీ.24.01.2024 సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం పట్ల రాష్ట్ర సమాచార కమిషన్ వారికి ఫిర్యాదు చేయడంతో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు తేదీ.11.03.2025న విచారణ తాఖీదు జారీ చేసి తేదీ. 04. 04. 2025న రాష్ట్ర సమాచార కమిషన్ మంగళగిరి కార్యాలయానికి హాజరుకావాలని నోటీసులో పేర్కొనడం జరిగిందని కొప్పాల రఘు తెలిపారు.

జర్నలిస్ట్ ఆవుల వెంకటేశ్వర్లు (బాబు) కు ఘన నివాళి

విశాలాంధ్ర-కావలి: సీనియర్ జర్నలిస్ట్ జర్నలిస్ట్ ఆవుల వెంకటేశ్వర్లు (బాబు) అకాల మరణంకు చింతిస్తూ శుక్రవారం కావలి పట్టణం లోని జర్నలిస్ట్ క్లబ్ నందు జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో నెల్లూరు లోని బొల్లినేని హాస్పిటల్ నుదు చికిత్స పొందుతూ అర్ధరాత్రి తుదిశ్వాస విడి చారు. బాబు ఆంధ్రభూమి దినపత్రికలో చిరకాలం పనిచేసి ప్రస్తుతం సదా మీకోసం దినపత్రికలో పనిచేస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్‌గా జర్నలిస్ట్ క్లబ్ ఏర్పాటులో కూడా కీలకంగా వ్యవహరించి అకాల మరణం చెందటం పాత్రికేయ రంగానికి తీరని లోటు అని పలువురు సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. బాబు ఆత్మాకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వోలేటి నాగేశ్వరరావు, ఎమ్ కోటేశ్వరరావు, సిద్ది జయప్రతాప్ రెడ్డి, చిమాటా కిషోర్, పసుపులేటి శ్రీనివాసులు, నవీద్, మస్తాన్, గోవింద్, జయరాజ్, భాస్కర్, వెంకటరమణయ్య, శ్రీనిక్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిమూర్తిపురంలో శరవేగంగా సిసి రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని ఆదిమూర్తి పురం గ్రామంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలుతో మండల నాయకుడు జాగర్లమూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదిమూర్తిపురం గ్రామం లో సిసి రోడ్లు నిర్మాణ పనులు టెంకాయ కొట్టి ప్రారంభించటం జరిగింది. మండల జాగర్లమూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వంలో గ్రామాలలో రోడ్లు అన్నీ గుంటలు మహిమగా మారాయని, ఎక్కడ కూడా గుప్పెడు మట్టి కూడా వేయలేదు అని, అసలు గ్రామాలని గాలికి వదిలేశారని మాట్లాడడం జరిగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గ్రామాల పై ప్రత్యేక దృష్టి సిసి రోడ్లకు ఎక్కువ నిధులు మంజూరు చేయటం జరుగుతుంది. ఎమ్మెల్యేగా గెలిచిన 9 నెలల కాలం లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయటం జరుగుతుంది. అందులో భాగంగానే మా గానుగపెంట పంచాయతీ కే ఇప్పటికే సిసి రోడ్ల నిర్మాణం కొరకు ఇప్పటికే 20 లక్షలు రూపాయిలు నిధులు మంజూరు చేయటం జరిగింది. అందుకు గాను మా పంచాయతీ తరుపున ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేయటం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఐతా వెంకటేశ్వర్లు, కొల్లా రామకృష్ణ, మాజీ సర్పంచ్ మంచాల ఏడుకొండలు, ఇంకా కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

అంతిమయాత్ర వాహనం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు రామ్మూర్తి నగర్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం పుండ్ల వేంకురెడ్డి చారిటబుల్ ట్రస్ట్ జ్ఞాపకార్థం అంతిమయాత్ర వాహనాన్ని, బిజెపి జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, హిందూ సంప్రదాయాల ప్రకారం అంతిమయాత్ర అనేది జీవితంలోని చివరి ఘట్టంఅనీ, ఇది ఒక పవిత్రమైన, ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత గలదని, మరణించిన వారి గౌరవాన్ని పరిరక్షిస్తూ, నిరుపేద కుటుంబాలకు తగిన సహాయాన్ని అందించేందుకు పట్టణ ప్రజలు ఉచితంగా టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి 9182735449 ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా పేదలకు గత 20 సంవత్సరాలు నుండి మంచినీరు అలాగే పేద విద్యార్థులకు స్కూళ్ల ఫీజులు అందిస్తున్న పుండ్ల వెంకురెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, గద్దం విజయ్ కుమార్, యారబోలు రాజేష్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, ఓబిసి మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, గిరి కుమార్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనలు ఢీ.. ఒకరు మృతి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని హైవే రోడ్డు పై గురువారం రాత్రి రెండు ద్విచ క్ర వాహనాలు ఎదురెదురు ఢీ కొట్టుకోంటంతో రాపూరు కు చెందిన షేక్ ముక్తార్ (వెల్డింగ్ షాపు, జనరే టర్స్ సప్లై ఓనర్) కు తీవ్రగాయాలు కావడంతో మేరుగైన వైద్యంకోసం నెల్లూరుకు తరలించగా అక్కడ నుండి చెన్నైకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తులని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: శనివారం ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వరికుంటపాడు మండలం కనియం పాడు గ్రామంలో అక్రమ సరికివేతకు గురైన జామాయిల్ భూములు పరిశీలన కార్యక్రమంలో మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంఎల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరుగ మురళీధర్ తదితరులు పాల్గొని భూములని పరిశీలించి అక్రమంగా జామాయిల్ ఇతర కలప నీ తస్కరించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ సంభందిత అధికారులకు వినతిపత్రం అందించనున్న నేతలు. కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు ఎంపీపీలు, సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోరారు.

నగరంలో కోలాహలంగా హోలీ సంబరాలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: హోలీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నగరంలో పండుగ వేడుకను ప్రజలు కోలాహలంగా నిర్వహించారు. ఉదయం నుంచి పుర ప్రజలు ఒకరికొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుని, సాంప్రదాయకంగా రంగవల్లుల ను ఒకరిపై ఒకరు చల్లు కొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్థానిక ఆత్మకూరు బస్టాండ్, బోసు బొమ్మ, గాంధీ బొమ్మ, ఆర్టీసీ బస్టాండ్, వేదాయపాలెం, అయ్యప్ప గుడి, బాలాజీ నగర్, ఏకె నగర్, స్వామి వివేకానంద సెంటర్, కోటమిట్ట, కుక్కలగుంట, కామాటి వీధి, గిడ్డంగి వీధి తదితర ప్రాంతాలలో పిల్లలు, పెద్దలు, మహిళలు ఆనందోత్సవాలతో హోలీ పండుగను జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం హోలీ పండుగ వేడుక ఆనందాలతో నిర్వహించుకోవాలని ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనగలూరు వెంకటేశ్వర్లు (స్వామి), దగ్గవోలు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కచ్చేరిమిట్టలో ఘనంగా శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి హనుమంత సేవ



విశాలాంధ్ర-కావలి: నెల్లూరు జిల్లా.. కావలి స్థానిక కచ్చేరి మిట్టలో వెలిసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి హనుమంత సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి హనుమంత సేవ ఉభయదాతలుగా నరహరి హరిబాబు-అమ్ములు, నరహరి సుబ్బరాయుడు- బుజ్జమ్మలు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి దంపతులు, వారి కుటుంబ సభ్యులు శుక్రవారం హనుమంత సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్న పిల్లల నృత్యాలు, కోలాటాలు, డీజేలతో ఆ ప్రాంతమంతా గోవింద నామస్మరినాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల స్పోర్ట్స్ మీట్ సంబరాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ స్పోర్ట్స్‌లో భాగంగా లాయర్ పేట,విఐపి రోడ్డు, భాగ్యనగర్, మంగమూరు రోడ్డు కందుకూరు, చీమకుర్తి, సింగరాయకొండ చైతన్య పాఠశాల బ్రాంచిల మధ్య విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ రాజేశ్వరి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ శివ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే ప్రిన్సిపల్స్ తంబి హర్షవర్ధన్ శేషయ్య అపర్ణ లక్ష్మణ్ సురేష్ మరియు నీలిమ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల ఆటల పోటీలు నిర్వహించడంవల్ల వారిలో మానసిక ఉల్లాసం మరియు క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యం పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల్ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీనివాస కళ్యాణోత్సవానికి సీఎంకు ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: అమరావతిలో వెంకటపాలెంలో ఉన్న వేంకటేశ్వరస్వామి వారికి శనివారం నిర్వహించనున్న కల్యాణోత్సవంలో పాల్గొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఆలయ ఈవో శ్యామలరావు, జేఈఓ వెంకన్న చౌదరి, బోర్డు మెంబర్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఇతర సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శనివారం వెంకటపాలంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోజరిగే శ్రీనివాస కళ్యాణోత్సవానికి సీఎంను ఆహ్వానించారు. ఈ మేరకు టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆహ్వాన పత్రికను సీఎంకు అందజేశారు.

కాకాణిపై వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కాకాణి వాడుతున్న అసభ్య పదజాలంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు. ప్రజా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై కాకాణి గోవర్ధన్ రెడ్డి వాడుతున్న బజారు భాషను తీవ్రంగా ఖండిస్తున్నాం రాష్ట్రంలో దొరికే మొత్తం ఫినాయిల్ ను తెచ్చి శుభ్రం చేసినా కాకాణి నోటి గబ్బుపోయేలా కనిపించడం లేదు. గోవర్ధన్ రెడ్డి పదేపదే చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, వాడుతున్న అసభ్య పదజాలంపై కఠినచర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాం. ప్రజాస్వామ్యంలో హుందా రాజకీయాలు ఉండాలి కానీ ఓటమి ఫ్రస్టేషన్ తో నోటికొచ్చినట్టు మాట్లాడటం దుర్మార్గం జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేతో పాటు మంత్రి పదవి వెలగబెట్టిన వ్యక్తి మాట్లాడే భాష ఇదాఅని ప్రజలు ఈసడించుకుంటున్నారు. ఈ మధ్య గోవర్ధన్ రెడ్డి పేరు ముందు డాక్టర్ అని రాయడంపేపర్లలోచూస్తున్నాంసాధారణంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి, వివిధ అంశాలపై పరిశోధనలు చేసిన వారికి యూనివర్సిటీలు డాక్టరేట్లు ప్రదానం చేస్తాయని తెలుసుకున్నాం కానీ గోవర్ధన్ రెడ్డి ఏ అంశం మీద పరిశోధన చేశాడో తెలియదు కానీ కొన్ని విషయాల్లో మాత్రం ఆయనకు కచ్చితంగా డాక్టరేట్ ఇవ్వాల్సిందే వావిలేటిపాడులో కోట్లాది రూపాయల విలువైన దళితుల భూములను ఆక్రమించినందుకు, టీడీపీ నాయకుల ఆస్తులను కక్షపూరితంగా విధ్వంసం చేసినందుకు, ఉదయగిరి నారాయణను లాకప్ డెత్ చేసిన ఎస్సైను ప్రోత్సహించినందుకు, దళితులను చంపి తప్పించుకోవడం ఎలా అనే అంశంపైనా కాకాణికి కచ్చితంగా డాక్టర్ ఇవ్వాలిరాజకీయ ఉద్యమాల్లోకి హిజ్రాలను ఉసిగొల్పిన విషయంలోనూ డాక్టరేట్ పొందేందుకు కాకాణిఅర్హుడునోటికొచ్చినట్టు అడ్డమైన భాషను మాట్లాడుతున్నందుకే వైసీపీ అధిష్టానం ఆయనకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినట్టుంది వరదాపురం రుస్తుం మైన్ లో సోమిరెడ్డి చేపట్టిన సత్యాగ్రహ దీక్షలోకి హిజ్రాలను పంపి ఇప్పుడు తనకు సంబంధం లేదంటున్నాడు. మా నాయకుడు సోమిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం కాదుదళితులమైన మాపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించిన పెద్దమనిషి గోవర్ధన్ రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు చేసేందేమీ లేకపోగా బజారు మనిషిలా మాట్లాడుతున్నాడు సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువును గ్రావెల్ కోసం కొల్లగొట్టేశాడు. జగనన్న కాలనీలకు అవినీతి మయంగా మార్చేశాడు 2014 ఎన్నికల్లో ఓట్ల కోసం గోవా నుంచి కల్తీ మద్యం తెప్పించి ఎందరో అమాయకుల చావుకు కారణమయ్యాడు కాకాణి ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ఆయనకు వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళికి పట్టిన గతి పట్టడం ఖాయం. సోమిరెడ్డిని తిట్టడంతోనే దినచర్య ప్రారంభించే కాకాణి ఇప్పటికైనా బూతుపురాణానికి స్వస్తి పలకాలని కోరుతున్నాం.

ఎస్సీ, బిసిల ఇళ్లకు అదనంగా రూ.50 వేలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్రంలోని ఫోటోని ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 1.ఓ కింద గత ప్రభుత్వ హయాంలో మంజూరై వివిధ దశల్లో నిర్మాణం అవుతున్న ఎస్సి, బిసి కులాలకు చెందిన లబ్ధిదారులకు గతంలో మంజూరు చేసిన 1,80,000 అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టిలకు 75 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తోందని మండల గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి మృత్యుంజయ, వర్క్ ఇన్స్పెక్టర్ కిరణ్‌లు తెలిపారు. ఎస్సీ లబ్ధిదారులు 122 మంది, బిసి తదితరులు 115 మంది, ఎస్టి లబ్ధిదారు 16 మంది మొత్తం 691 మంది తమ ఇళ్లను వివిధ దశల్లో నిర్మించుకుంటూ ఉన్నారని ఆయన తెలిపారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చే మొత్తం గత ప్రభుత్వం ఇచ్చిన దానికి అదనంగా ఈ మొత్తాలను ఇస్తుందని ఆయన తెలిపారు. వీళ్లను జూన్ 1వ తేదీలోగా పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం సూచించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2. ఓ కింద ప్రస్తుతం కొత్తగా ఇల్లు కావాలని 931 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అందులో ఇప్పటికే రెవెన్యూ అధికారులు 550 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం కూడా జరిగిందని తెలిపారు.

రాష్ట్ర వర్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌ను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్ర వర్ఫ్ బోర్డు చెర్మన్ అబ్దుల్ అజీజ్‌ను రాపూరు మండల టిడిపి ముస్లీం సోదరులు వేంకటగిరి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ అహమ్మద్ మైనారిటీ మండల నాయకులు సయ్యద్ ఫైరోస్, రాపూర్ పట్టణ ముస్లిం నాయకులు షేక్ లతీఫ్, రాపూరు పట్టణ 66వ బూత్ మైనార్టీ నాయకులు ఎస్.కె నూరు మరియు రాపూరు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింతగుంట రాజా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు.

ఐక్యత, ప్రేమ, సామరస్యానికి ప్రతీక హోలీ

- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు(కలెక్టరేట్): ఆంధ్రప్రదేశ్ ప్రజలకు హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిహోలీ పండుగ రంగుల సమ్మేళనం మాత్రమే కాకుండా, ఐక్యత, ప్రేమ, సామరస్యానికి ప్రతీక, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే రంగులు పండుగ అని . సామాజిక సమగ్రతకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ ప్రతి ఒక్కరికి సంతోషం, శాంతి, మానవతా విలువలు అందించాలని మంత్రి ఆనం ఆకాంక్షించారు. హోలీ పండుగ సందేశం ద్వేషానికి దూరంగా, స్నేహాన్ని పెంపొందించేలా మారాలని, సమాజంలో సదభిప్రాయాలు, సద్భావన, సామరస్యాన్ని ప్రోత్సహించేందుకు అందరూ ముందుకు రావాలని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కలువాయి: గ్లూకోమా వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కలువాయి సబ్ బ్రాంచ్ ఛైర్మన్ జి.పెంచల పుల్లయ్య, ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం ఎర్రబెల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ ఆప్తమాలజి ఆఫీసర్ ఎన్ ఎన్ శైలజ హాజరై ఉయ్యాలపల్లి ఎర్రబెల్లి కోటూరుపల్లి గ్రామాలలోని వారికి కంటి పరీక్షలు జరిపి 40 మందికి కళ్ళజోడు ఇవ్వడం జరిగింది. కొంతమందికి ఐ డ్రాప్స్ మరియు మందులు ఇవ్వడం జరిగిందని, 13 మందికి నెల్లూరు నందు కంటి ఆపరేషన్ ఉచితంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల పల్లి సర్పంచ్. పుల్లే పరదేశి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.